వాస్తవాలు పలుకు
DD9 వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం 03-06-2026

## మీ సేవలకు సలాం

- విధి నిర్వహణకు రాష్ట్ర స్థాయి గుర్తింపు
- తెలంగాణ పోలీస్ ఉత్తమ సేవా పురస్కారానికి
- శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం ఎంపిక


3

# గౌలిదొడ్డిలో ఆకాశాన్ని తాకేలా భారీ నిర్మాణం



### ఈ నిర్మాణానికి నిబంధనలు వర్తించవా?

- 111 జీవో కేవలం కాగితాలకే పరిమితమా?
- భారీ భవనానికి ఎవరి అండదండలు?
- నిబంధనలపై నీళ్లు చల్లిన నిర్మాణ మాఫియా?
- చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం
- విజిలెన్స్ ఎంట్రీ ఇవ్వాల్సిందేనా
- చర్యలకు జంకుతున్న అధికార యంత్రాంగం

నార్సింగి సర్కిల్ పరిధిలోని గౌలిదొడ్డి ప్రాంతంలో భారీ భవన నిర్మాణం యథేచ్ఛగా కొనసాగుతుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. ఒకప్పుడు 111 జీవో పరిధిలో ఉండి పర్యావరణ పరిరక్షణ పేరుతో కఠిన నిబంధనలకు లోబడి ఉన్న ఈ ప్రాంతంలో ప్రస్తుతం ఆకాశాన్ని తాకేలా నిర్మాణాలు సాగుతుండటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు ఎలాంటి తనిఖీలు నిర్వహించడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.భారీ యంత్రాలు,వందలాది టన్నుల నిర్మాణ సామగ్రితో పనులు కొనసాగుతున్నా అధికార యంత్రాంగం మౌనంగా ఉండడం వెనుక కారణాలేంటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

2

రాజేంద్రనగర్, జూన్ 02 డిడి 9 వార్త

## సిద్దిపేట జిల్లా మిట్టపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

- ఇసుక లారీని ఢీకొట్టిన కారు..మణుగూరు ప్రాంతానికి చెందిన దంపతులు మృతి
- మరో ఇద్దరి పరిస్థితి విషమం.


3

## మణికొండ పీఎం శ్రీ హైస్కూల్‌కు రాష్ట్ర స్థాయి కీర్తి

- 450 నుండి 1400కు చేరిన విద్యార్థుల సంఖ్య
- హెచ్ఎం నిరంజన్ అద్భుత ప్రగతికి దక్కిన గౌరవం
- రాష్ట్ర అవతరణ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఘన సన్మానం


4



## నూతన తహశీల్దార్ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**బోనకల్,జూన్ 02,(డీడీ9 వార్త):**

మండల తహశీల్దార్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చల్లూరి సుధాకర్ ను మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. తాహాసిల్దార్ ను సన్మానించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయన్నపేట సర్పంచ్,ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వర రావు, పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు నల్లమోతు సత్యనారాయణ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బాలకృష్ణ,రావినూతల సర్పంచ్ భద్రు నాయక్ మరీదు శ్రీనివాసరావు,జ్వాల,గుగులోత్ చందు,మల్లెల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

- **ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధన కోసం పనిచేద్దాం**

**బోనకల్,జూన్ 02,(డీడీ9 వార్త):**

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బోనకల్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా తెలంగాణ ఆంధ్ర బోర్డర్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపానికి పార్టీ నాయకులు,కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఖమ్మం బస్టాండ్ సెంటర్‌లోని తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాధనలో ఆయన చేసిన కృషిని కొనియాడారు. తదుపరి బోనకల్ మండల కేంద్రంలో పార్టీ జెండాను ఎర్రగడ్డ రమేష్ ఎగురవేసారు , జైబోలో తెలంగాణ నినాదాలతో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా సాగి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ,ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించడంలో బీఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, మాజీ జెడ్పిటిసి బానోతు కొండ,పార ప్రసాద్, బంధం నాగేశ్వరరావు, గద్దె వెంకటేశ్వర్లు,గుండపనేని సుధాకర్ రావు, యార్లగడ్డ రమేష్, తేలూరి రమేష్, బానోతు రాజు నాయక్, సిహెచ్ శ్రీనివాస ప్రసాద్, గూగులోతు శ్రీను, షేక్ మేరా సాహెబ్, అంతటి రవి ప్రసాద్, మరిదు శేషు, గంగుల పుల్లయ్య, బాదావత్ గాంగు, ఒరుగు నరసింహారావు, చేబ్రోలు నాగరాజు, యోగి శ్రీనివాస్, టైగర్, పవన్, బానోతు సైదా, నాగరాజు, బాజీ శ్రీరామ్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గౌలిదొడ్డిలో ఆకాశాన్ని తాకేలా భారీ నిర్మాణం

- **ఈ నిర్మాణానికి నిబంధనలు వర్తించవా?**
- **111 జీవో కేవలం కాగితాలకే పరిమితమా?**
- **భారీ భవనానికి ఎవరి అండదండలు?**
- **విజిలెన్స్ ఎంట్రీ ఇవ్వాల్సిందేనా**
- **చర్యలకు జంకుతున్న అధికార యంత్రాంగం**



**రాజేంద్రనగర్, జూన్ 02 డిడి 9 వార్త**

నార్సింగి సర్కిల్ పరిధిలోని గౌలిదొడ్డి ప్రాంతంలో భారీ భవన నిర్మాణం యథేచ్ఛగా కొనసాగుతుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. ఒకప్పుడు 111 జీవో పరిధిలో ఉండి పర్యావరణ పరిరక్షణ పేరుతో కఠిన నిబంధనలకు లోబడి ఉన్న ఈ ప్రాంతంలో ప్రస్తుతం ఆకాశాన్ని తాకేలా నిర్మాణాలు సాగుతుండటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు ఎలాంటి తనిఖీలు నిర్వహించడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.భారీ యంత్రాలు ,వందలాది టన్నుల నిర్మాణ సామగ్రితో పనులు కొనసాగుతున్నా అధికార యంత్రాంగం మౌనంగా ఉండడం వెనుక కారణాలేంటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిర్మాణానికి సంబంధించి పూర్తి స్థాయి అనుమతులు ఉన్నాయా ..? అని ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు, పూర్తిగా చెల్లించారా..? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా పనులు జరుగుతున్నట్లయితే ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గతంలో చిన్నచిన్న నిర్మాణాలపైనా చర్యలు తీసుకున్న అధికారులు ,ఇప్పుడు భారీ స్థాయిలో సాగుతున్న ఈ నిర్మాణంపై ఎందుకు స్పందించడం లేదన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. చర్యలకు జంకుతున్నారా..? లేక ఎవరి ఒత్తిళ్లకైనా లోనవుతున్నారా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

గౌలిదొడ్డిలో జరుగుతున్న ఈ నిర్మాణంపై ఉన్నతాధికారులు,విజిలెన్స్ విభాగం ప్రత్యేక దృష్టి సారించి వాస్తవ పరిస్థితులను వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనల మేరకు నిర్మాణం జరుగుతుంటే ప్రజలకు వివరాలు వెల్లడించాలని, లేకపోతే అక్రమాలు ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.అధికారుల స్పందన కోసం స్థానికులు ఎదురుచూస్తున్నారు.

## ఘనంగా 13వ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- **ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగరవేసిన అధికారులు**

**బోనకల్, జూన్ 02,(డీడీ9 వార్త) :**



దశాబ్దాల కల తెలంగాణ స్వరాష్ట్రం కల నెరవేరిన రోజు జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మంగళవారం మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు, వివిధ గ్రామ పంచాయతీల్లో ఘనంగా నిర్వహించారు . ముందుగా ఆంధ్ర తెలంగాణ సరిహద్దు బోర్డర్ లో గల తెలంగాణ అమర వీరుల స్థూపం వద్ద పూల మాల వేసి అమరులకు ఘన నివాళులు అర్పించారు,ఖమ్మం ప్రధాన కూడదు వద్ద జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు,అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దూరం రమాదేవి జాతీయ జెండా ఎగురవేశారు, స్త్రీ శక్తి భవన్లో మండల సమైక్య అధ్యక్షురాలు జాతీయ జెండా ఎగురవేశారు,చివరిగా తాహాసిల్దార్ కార్యాలయం వద్ద తాహసిల్దార్ సిహెచ్ సుధాకర్ జాతీయ జెండా ఎగరవేసి మండల ప్రజలకు అధికారులకు రాజకీయ నాయకులకు 13వ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు,స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై పొదిలి వెంకన్న జాతీయ జెండా ఎగరవేసి తమ సిబ్బందితో కలిసి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ వేముల స్రవంతి జాతీయా జెండా ఎగరవేశారు,నీటిపారుదల శాఖ కార్యాలయంలో మండల డీఈఈ తమ్మారపు వెంకటేశ్వర్లు జాతీయ జెండా ఎగరవేశారు, మండల విద్యా వనరుల కార్యాలయం విద్యాశాఖ అధికారి పుల్లయ్య జాతీయ జెండా ఎగురవేశారు,స్థానిక బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ భానోత్ జ్యోతి జాతీయ జెండా ఎగరవేసి ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, వీరితోపాటు మండల కేంద్రంలో ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ సర్పంచులు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఎగరవేసి గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మండలంలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి ఆయన తమ ప్రసంగంలో వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ జి లక్ష్మణ్ నాయక్,ఆర్ఐ మైథిలి,ఏపిఎం కే వెంకటేశ్వర్లు,సర్వేయర్ రమేష్, ఏపీఓ బీ కృష్ణకుమారి,ఎంపీడీవో కార్యాలయాన్ని అధికారులు సిబ్బంది,పోలీస్ సిబ్బంది,వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఆలు బాకా, సురవీడు పంచాయతీల్లో పిడుగుల బీభత్సం..

- **35 మేకలు, మూడు ఆవుల మృతి..**
- **మహిళ మేకల కాపరికి గాయాలు..**

**జూన్ 02 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం ఆలుబాక, సురవీడు గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. గ్రామానికి చెందిన గిరిజన రైతులు ఉదయం మేతకు అడవికి తీసుకువెళ్లిన మేకలను తిరిగి గ్రామానికి తీసుకువస్తుండగా.. చెరువు సమీపంలో సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో హఠాత్తుగా మేకల మందపై పిడుగు పడింది. దీంతో అక్కడికక్కడే ఐదుగురు రైతులకు చెందిన 35 మేకలు మృతి చెందాయి. అదేవిధంగా మేకలను ఇంటికి తోలుకు వస్తున్న గిరిజన మహిళా రైతు మధ్య చిన్నక్క పిడుగుపాటుకు గాయాలు పాలయ్యింది. వెంటనే స్థానికులు స్థానిక 108కు సమాచారం అందించగా, వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అదేవిధంగా సురవీడు గ్రామపంచాయతీ పరిధిలో కురిసిన వర్షానికి బాణారి ఎర్రయ్య, కోర్సా చంద్రశేఖర్ రైతులకు సంబంధించిన ఆవుల మందపై పిడుగు పడగా మూడు ఆవులు అక్కడికక్కడే మృతి చెందాయి. హఠాత్పరిమాణంతో చనిపోయిన మేకలకు, ఆవులకు సంబంధించిన రైతులు, కన్నీరు, మున్నీరు అవుతున్నారు. ప్రభుత్వం తమను వెంటనే ఆదుకోవాలని,వారు కోరుతున్నారు.



# గ్రామపంచాయతీలో జెండా ఎగురవేసి, అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన - మ్యాడారం గ్రామ సర్పంచ్ వీర్ పాల్

**డిడి9వార్త / పెద్దపల్లి జూన్ 2:**



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మ్యాడారం గ్రామం గ్రామపంచాయతీ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్పంచ్ మేడారం వీర్ పాల్ గ్రామపంచాయతీ ఆవరణలో జెండా ఎండ ఎగరవేయడం జరిగింది. గ్రామపంచాయతీ వద్ద తెలంగాణ అమరవీరులకు సర్పంచ్ మ్యాడారం వీర్ పాల్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అలాగే వారిత్యాగాలనుస్మరించుకున్నారు. అనంతరం మ్యాడారం గ్రామ పంచాయతీ లో విధులు నిర్వహిస్తుంది ఇబ్బందికి నూతన వస్త్రాలు సమర్పించడంజరిగింది. అలాగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ మ్యాడారం వీర్ పాల్ అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మ్యాడారం వీర్ పాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన వెనుక విద్యార్థులు, యువత, ప్రజల త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి ఉన్నాయని అన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలు, త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని గ్రామ సర్పంచ్ మ్యాడారం వీరు పాల్ అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మ్యాడారం వీర్ పాల్ ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ పాలకవర్గం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవలకు సలాం

- **విధి నిర్వహణకు రాష్ట్ర స్థాయి గుర్తింపు**
- **తెలంగాణ పోలీస్ ఉత్తమ సేవా పురస్కారానికి**
- **శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం ఎంపిక**
- **1996 బ్యాచ్ ఎస్ఐగా ప్రారంభమైన సేవా ప్రస్థానం - ఏసీపీ స్థాయికి ఎదిగి అరుదైన గౌరవం**

**రాజేంద్రనగర్,జూన్ 2 డిడి 9 వార్త**

ప్రజా సేవే పరమావధిగా,విధి నిర్వహణనే ధ్యేయంగా భావించి మూడు దశాబ్దాలుగా పోలీసు శాఖలో అంకితభావంతో పనిచేస్తున్న శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం పరికెకు రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత గౌరవాల్లో ఒకటైన "తెలంగాణ పోలీస్ ఉత్తమ సేవా పథకం"పురస్కారాన్ని ప్రకటించింది.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వెల్లడించిన అవార్డుల జాబితాలో ఆయన పేరు చోటు చేసుకోవడం పోలీసు శాఖలో ఆనందాన్ని నింపింది.1996 బ్యాచ్ సివిల్ సబ్ఇన్స్పెక్టర్గా పోలీసు శాఖలో చేరిన నాగభూషణం పరికె,తన సేవా కాలంలో వివిధ హోదాల్లో సమర్థవంతంగా పనిచేస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు. క్రమశిక్షణ,నిజాయితీ,ప్రజల పట్ల బాధ్యతాయుత వైఖరితో అంచెలంచెలుగా ఎదిగి ప్రస్తుతం శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీగా సేవలందిస్తున్నారు.

గత రెండేళ్లుగా ట్రాఫిక్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఆయన రహదారి భద్రత, ట్రాఫిక్ నియంత్రణ,ప్రజలకు మెరుగైన సేవలందించడంలో విశేష కృషి చేశారు. అంతకు ముందు సూర్యాపేట డీఎస్పీగా పనిచేసి ప్రజలతో పాటు ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు.



ఇప్పటికే పలు అవార్డులు, రివార్డులు అందుకున్న నాగభూషణం పరికెకు రాష్ట్ర స్థాయి ఉత్తమ సేవా పురస్కారం లభించడంపై పోలీసు అధికారులు, సిబ్బంది ,ప్రజాప్రతినిధులు, మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యక్షంగానూ వివిధ సామాజిక మాధ్యమాల్లో అభినందనలు తెలిపారు. ఆయన సేవా స్ఫూర్తి యువ పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తోందని మీ సేవలకు సలాం అంటూ కొనియాడారు.

# స్థానిక ప్రజలకు రాకపోకల సౌకర్యం కల్పించాలి

- **గుర్తింపు కార్డు ఆధారంగా స్థానికులను అనుమతించే అంశాన్ని పరిశీలిస్తామని హామీ**

**రాజేంద్రనగర్,జూన్ 02 డిడి 9 వార్త**

రాజేంద్రనగర్ పరిసర ప్రాంతాల ప్రజలకు రాకపోకల సౌకర్యం కల్పించాలని బీజేపీ నాయకులు అన్నారు.ఈ సందర్భంగా నార్మ్ డైరెక్టర్ మీనాక్షి సుందరంను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బుద్వేల్, ప్రేమావతిపేట్,శివరాంపల్లి, భవానీ కాలనీ,కిస్మత్పూర్ తదితర బస్తీల ప్రజలు నార్మ్ గేటు ద్వారా నేరుగా నేషనల్ హైవేకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం ప్రజలు దూరప్రాంతాల మీదుగా ప్రయాణించాల్సి వస్తోందని,దీంతో సమయం, ఇంధనం వృథా అవుతోందని వివరించారు.వినతిని స్వీకరించిన నార్మ్ డైరెక్టర్ మీనాక్షి సుందరం,స్థానిక ప్రజలకు ప్రభుత్వ గుర్తింపు కార్డు ఆధారంగా అనుమతి కల్పించే అంశాన్ని పరిశీలిస్తామని,సంబంధిత అధికారులతో చర్చించి సాధ్యమైన మేరకు సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో



గోల్కొండ - గోషామహల్ ప్రభారి వై.శ్రీధర్,జిల్లా బీజేపీ కార్యదర్శి పి.మల్లేష్ యాదవ్, రవీందర్,ఇ.వేణుగోపాల్, కవిత,పద్మావతి, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పీఏసీఎస్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి

**గోవిందరావుపేట, జూన్ 2 (డిడి 9వార్త)**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గోవిందరావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) కార్యాలయంలో మంగళవారం జాతీయ జెండాను చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను ఈ సందర్భంగా స్మరించుకుని నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి సంవత్సరం జూన్ 2న ఘనంగా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# సిద్దిపేట జిల్లా మిట్టపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

- **ఇసుక లారీని ఢీకొట్టిన కారు..మణుగూరు ప్రాంతానికి చెందిన దంపతులు మృతి**
- **మరో ఇద్దరి పరిస్థితి విషమం.**

**మణుగూరు.జూన్ 2 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుకు చెందిన దంపతులు ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషాద ఘటన సిద్దిపేట ప్రాంతంలో చోటుచేసుకుంది. మణుగూరులో రవి గ్రాఫిక్స్ నిర్వహిస్తున్న రవి, ఆయన భార్య సునీత ప్రయాణిస్తున్న కారు ముందున్న ఇసుక లారీని ఢీకొనడంతో ప్రమాదం జరిగింది.

ఈ ప్రమాదంలో రవి, సునీత అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. కారులో ఉన్న వారి కుమారుడు, కోడలు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టి గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

మణుగూరులో సుపరిచితులైన రవి, సునీత మృతి వార్త తెలిసి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ విషాద ఘటనతో మణుగూరు ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ప్రమాదానికి గల పూర్తి కారణాలు ఇంకా తెలియరాలేదు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గాయపడిన కుమారుడు, కోడలు చికిత్స పొందుతున్నట్లు సమాచారం. మృతుల కుటుంబానికి పలువురు ప్రముఖులు, స్థానికులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.





## రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తేనే

# అమరవీరులకు నిజమైన నివాళి ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట:జూన్02 (డిడి 9 వార్త)**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ క్యాంపు కార్యాలయం ప్రభుత్వ ఆసుపత్రి మున్సిపల్ కార్యాలయాలలో నిర్వహించిన వేడుకలలో ముఖ్య అతిథిగా గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు ఈ క్రమంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నమస్కరిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ నేపథ్యంలో స్వాతంత్ర సమరయోధులు రాష్ట్రం సిద్ధించడానికి విశేష కృషి చేసిన పెద్దల ఫోటోలకు పూలాభిషేకం చేసి నివాళి అర్పించారు అనంతరం మాట్లాడుతూ తెలంగాణ వేలాది మంది విద్యార్థులు యువకులు రైతులు ఉద్యోగులు చేసిన ఉద్యమాలు అమరవీరుల త్యాగాల ఫలితంగానే రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులందరికీ ఘన నివాళులు అర్పిస్తూ వారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం కేవలం పరిపాలనా విభజన మాత్రమే కాకుండా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు రాష్ట్ర ఏర్పాటుతో తెలంగాణ భాష యాస సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేక గుర్తింపు లభించిందని బతుకమ్మ బోనాలు వంటి పండుగలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందడం గర్వకారణమని అన్నారు

రాష్ట్ర ఏర్పాటు అనంతరం గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు తాగునీరు విద్యుత్ విద్యా సదుపాయాల అభివృద్ధితో పాటు రైతులకు సాగునీరు అందించేందుకు అనేక ప్రాజెక్టులు చేపట్టబడినట్లు తెలిపారు.ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు

తెలంగాణ సాధనలో యువత పోషించిన పాత్రను గుర్తు చేస్తూ రాష్ట్ర భవిష్యత్తును నిర్మించే బాధ్యత కూడా యువతదేనని అన్నారు చదువు క్రమశిక్షణ కష్టపడి పనిచేసే తత్వంతో యువత ముందుకు సాగి అమరవీరుల కలలను సాకారం చేయాలని కోరారు

రాష్ట్రం ఏర్పడటం అంతిమ లక్ష్యం కాదని అభివృద్ధి చెందిన తెలంగాణ నిర్మాణమే అసలు లక్ష్యమని పేర్కొన్నారు కుల మత రాజకీయ భేదాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేసి ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా కృషి చేయాలని అదే అమరవీరులకు అందించే నిజమైన నివాళి అవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, ఆత్మ కమిటీ చైర్మన్ సులకపల్లి వీరభద్ర రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, జిల్లా పిసిసి సభ్యులు తుమ్మా రాంబాబు, రేమల్ల కేదార్నాథ్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు వివిధ శాఖల అధికారులు మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

అనంతరం మున్సిపాలిటీ పరిధిలో మెరుగైన విద్యుత్ సరఫరా అందించాలని ఆలోచనతో నూతనంగా ఏర్పాటు చేసిన అయిదు నూతన ట్రాన్స్ఫార్మర్ల ప్రారంభించారు ఈ క్రమంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కామ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి దాతలను అభినందించారు.

# మణికొండ పీఎం శ్రీ హైస్కూల్‌కు రాష్ట్ర స్థాయి కీర్తి

- **450 నుండి 1400కు చేరిన విద్యార్థుల సంఖ్య**
- **హెచ్ఎం నిరంజన్ అద్భుత ప్రగతికి దక్కిన గౌరవం**
- **రాష్ట్ర అవతరణ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఘన సన్మానం**
- **మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో అభినందన సభ**



**రాజేంద్రనగర్,జూన్ 02 డిడి 9 వార్త**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేళ విద్యా రంగంలో మణికొండ పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అరుదైన ఘనతను సొంతం చేసుకుంది.పాఠశాల విద్యా వికాసానికి అహర్నిశలు శ్రమిస్తూ, ప్రభుత్వ పాఠశాలను ప్రగతి పథంలో నడిపిస్తున్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వి.నిరంజన్ ప్రతిభను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. మంగళవారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అధికారిక వేడుకల్లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నిరంజన్ ను ప్రభుత్వం ఘనంగా సత్కరించి,విశిష్ట పురస్కారాన్ని అందజేసింది.

**450 నుండి 1400కు చేరిన విద్యార్థుల సంఖ్య**

వి.నిరంజన్ మణికొండ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన సమయంలో స్కూల్లో కేవలం 450 మంది విద్యార్థులు మాత్రమే ఉండేవారు.కానీ, విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యంగా ఆయన చూపిన అంకితభావం,నిరంతర కృషి, సమర్థవంతమైన నాయకత్వంతో పాఠశాల రూపురేఖలే మారిపోయాయి. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా మణికొండ ప్రభుత్వ స్కూల్‌ను తీర్చిదిద్దడంతో, ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య రికార్డు స్థాయిలో 1400కు చేరుకుంది. ఒక ప్రభుత్వ పాఠశాలలో ఇంత భారీ స్థాయిలో విద్యార్థుల సంఖ్య పెరగడం ఆయన నిరుపమాన సేవలకు నిదర్శనం. దీన్ని గుర్తించే ప్రభుత్వం ఈ అత్యున్నత పురస్కారంతో గౌరవించింది.

**మణికొండలో ఘనంగా అభినందన సభ**

రాష్ట్ర స్థాయి సత్కారం అందుకున్న హెచ్ఎం నిరంజన్ ను అభినందిస్తూ మణికొండలో మాజీ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది. నిరంజన్ ను శాలువాలు, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ.. మణికొండ హైస్కూల్‌ను ఒక మోడల్ స్కూల్‌గా మార్చడంలో నిరంజన్ పాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

"కేవలం 450 మంది ఉన్న విద్యార్థుల సంఖ్యను 1400 కు పెంచడం సాధారణ విషయం కాదు.నాణ్యమైన విద్య,క్రమశిక్షణ,నూరు శాతం ఉత్తమ ఫలితాల సాధనలో ఆయన చేసిన కృషి వల్లే ఇది సాధ్యమైంది.మన మణికొండ పాఠశాలకు రాష్ట్ర స్థాయిలో ఈ గుర్తింపు రావడం ఇక్కడి ప్రజలందరికీ గర్వకారణం. ఆయన సేవలు ఇతర ఉపాధ్యాయులకు రోల్ మోడల్ గా నిలుస్తుందని

రామకృష్ణ రెడ్డి అన్నారు.

ఈ అభినందన కార్యక్రమంలో మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దశరథ్ నాయక్,స్థానిక నాయకులు బషీర్,శ్రవణ్,నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యా కమిటీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని హెచ్ఎం నిరంజన్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.



# ఒకే సారి 109 మంది విద్యుత్ ఉద్యోగుల రక్తదానం

**భద్రాచలం, జూన్ 2 , డిడి9 వార్త**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యుత్ సంస్థ భద్రాచలం డివిషనల్ కార్యాలయంలో డీఈ జీవన్ కుమార్ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్, రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో మంగళవారం రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరాన్ని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజు నిర్వహించిన ఇలాంటి బృహత్తర కార్యక్రమంలో విద్యుత్తు సంస్థలోని ఒకేసారి 109 మంది విద్యుత్ అధికారులు, సిబ్బంది, ఆన్ మ్యాన్ వర్కర్స్, స్పాట్ బిల్లర్స్, ప్రవేట్ వర్కర్స్ పాల్గొని రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎంతో మందికి రక్తదానం చేసి మీరంతా ప్రాణదాతలుగా మారారని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఏవో శ్రీధర్, ఏడీఈలు నరసింహారావు, ప్రభాకర్, ఉమామహేశ్వరరావు, వేను, ఏఈలు కె.రాజారావు, ఉపేందర్, రోహిణి, జ్యోతి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# బండారు చందర్రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్యులకు ఘన సన్మానం

**భద్రాచలం, జూన్ 2 , డిడి9 వార్త**

పేదవాడికి ప్రభుత్వ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత డాక్టర్ కోటిరెడ్డికి, హోమియో వైద్యానికి గుర్తింపు తీసుకువచ్చిన ఘనత

డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు కి దక్కుతుందని బండారు చందర్రావు చారిటబుల్ ట్రస్టు సభ్యులు ఎంబి నర్సారెడ్డి, కొలగాని బ్రహ్మచారిలు పేర్కొన్నారు. మంగళవారం ట్రస్టు ఆధ్వర్యంలో ఇటీవల పదవి విరమణ పొందిన డాక్టర్ ఎం వి కోటిరెడ్డి డాక్టర్ హోమియో వెంకటేశ్వరరావులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంబి నర్సారెడ్డి, కొలగాని బ్రహ్మచారిలు మాట్లాడుతూ డాక్టర్ కోటిరెడ్డి హయాంలో భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి అనేక రకాల ప్రోత్సాహాలు లభించాయని అన్నారు. అలాగే భద్రాచలం అంటే ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ హోమియో వైద్యా అభివృద్ధికి డాక్టర్ వెంకటేశ్వరరావు ఎంతో కృషి చేశారని కొనియాడారు. రోగులతో అధిక సమయాన్ని గడిపి వారి సమస్యలను కులంకుశంగా ఆలకించడమే కాకుండా వారికి మనోధైర్యాన్ని నింపడంలో వెంకటేశ్వరరావు తన ప్రత్యేకతను చాటారని అన్నారు. భద్రాచలం కేంద్రంగా హోమియో ఆయుర్వేదిక్ యోగ సేవలను పెంపొందించడంలో డాక్టర్ వెంకటేశ్వరరావు నిరంతరాయంగా కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీబీజీ తిలక్, పారెల్లి సంతోష్ కుమార్. నాదెండ్ల లీలావతి, నకిరేకంటి నాగరాజు, కుంజా శ్రీనివాస్ ,కనక శ్రీ , సంద్ర భూపేంద్ర పాల్గొన్నారు.

# సీతక్క చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

# గ్రామీణాభివృద్ధికి కొత్త దిశ

**గోవిందరావుపేట, జూన్ 2 ( డి డి 9 వార్త)**



గ్రామీణాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కొత్త రూపు తీసుకొస్తోందని, ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం అవుతోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం గోవిందరావుపేట మండలం రంగాపూర్ గ్రామంలో 27 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను మంత్రి అందజేశారు. అనంతరం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ఆధ్వర్యంలో రూ.8 కోట్ల వ్యయంతో జాతీయ రహదారి163 నుంచి రాఘవపట్నం వరకు రహదారి విస్తరణ, జంపన్న వాగుపై వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తదుపరి, రాఘవపట్నం-ఇప్పలగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో రూ.4.80 కోట్ల వ్యయంతో నిర్మించిన 98 ఇందిరమ్మ ఇళ్ల సామూహిక గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని తెలిపారు. రాఘవపట్నం రహదారి విస్తరణ పూర్తైతే రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, మేడారం జాతరకు వచ్చే భక్తులకు కూడా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మంత్రి సీతక్కను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి గ్రామస్తులతో కలిసి భోజనం చేస్తూ ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, రాఘవపట్నం సర్పంచ్ రామ్మోహన్, డీపీఓ వెంకయ్య, హౌసింగ్ పీడీ, ఎంపీడీవో, ఎంపీఓ, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా..

- **ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి శుభాకాంక్షలు తెలిపిన అధికారులు.**

**మణుగూరు.జూన్ 2 (డి డి 9వార్త)**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని వివిధ శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో అద్దంకి నరేష్ , ఎంపీవో పల్నాటి వెంకటేశ్వర్లు, సీఐ నాగబాబు, ఎస్ఐ నగేష్ కుమార్, ఎస్ఐ రౌఫ్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (FRO) పి స్నేహలత, టి వెంకటేశ్వర్లు (DYRO), జి శశిరేఖ (FBO), సాంబ (ఆఫీసు అసిస్టెంట్) తదితర అధికారులు ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజల ఆకాంక్షలు నెరవేరేలా ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరవీరులు చేసిన త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రజల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, విద్య, వైద్యం వంటి రంగాల్లో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు. అధికారులు ప్రజలకు మరింత చేరువై పారదర్శకంగా సేవలందించాలని సూచించారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కేవలం ఒక చారిత్రాత్మక ఘట్టం మాత్రమే కాదని, అది కోట్లాది ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అనంతరం అధికారులు మరియు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరస్పరం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ రాష్ట్ర ప్రగతి, ప్రజా సంక్షేమం కోసం కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు.

# కిస్మత్‌పూర్‌లో ఘనంగా తెలంగాణ అవతరణ వేడుకలు

- **బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ**
- **అమరవీరులకు నివాళులు**
- **తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేది బీజేపీయే**
- **నిరుడు శేఖర్ ముదిరాజ్**



**రాజేంద్రనగర్,జూన్ 02 డిడి 9 వార్త**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ పరిధిలోని కిస్మత్‌పూర్ 122వ డివిజన్‌లో వివేకానంద విగ్రహం కూడలి వద్ద బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ఉద్యమ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్,రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యుడు నిరుడు శేఖర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమం చరిత్రలో చిరస్మరణీయమైందని పేర్కొన్నారు.అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు.

తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే శక్తి భారతీయ జనతా పార్టీకే ఉందని శేఖర్ ముదిరాజ్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుండగా, తెలంగాణలో కూడా బీజేపీ ప్రజలకు నమ్మకమైన ప్రత్యామ్నాయంగా ఎదుగుతోందని తెలిపారు.

రైతులు,యువత,మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే బీజేపీ లక్ష్యమని, అవినీతి రహిత పాలనతో అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటికి చేరేలా పార్టీ కృషి చేస్తోందని చెప్పారు. తెలంగాణ భవిష్యత్తు కోసం బీజేపీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జాగీర్ మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు నరేష్ యాదవ్, మాజీ కార్పొరేటర్ ప్రశాంత్ నాయక్,స్వర్ణలతభీమార్జున్ రెడ్డి,మల్లారెడ్డి, దామోదర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,నర్సింగ్ రావు,భాస్కర్ రెడ్డి, పవన్ సాయి,ప్రవీణ్ గౌడ్, నాయకులు ,కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో భద్రాచలంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ సంబరాలు

**భద్రాచలం, జూన్ 2 డిడి9 వార్త**

భద్రాచలం పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సంబరాలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద జాతీయ పతాకాన్ని బిఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గం ఇంచార్జ్ రావులపల్లి రాంప్రసాద్, మానె రామకృష్ణలు ఆవిష్కరించి అమరవీరుల స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ రాష్ట్ర ఆవిర్భావం నెరవేర్చిన కేసీఆర్ ప్రజల హృదయాల్లో చెరగని స్థానం దక్కించుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చుడో, కెసిఆర్ సచ్చుడో అనే రీతిన ఆనాడు ఆయన చేసిన ఉద్యమ తీవ్రతను వివరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు కొట్లాడిన తీరు గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పటానికి ప్రాణ త్యాగాలు చేసిన అమరుల సేవలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని, బంగారు తెలంగాణ సాధనకు అందరు నడుం బిగించాలని కోరారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను గౌరవించకుండా ఈ రాష్ట్ర ప్రగతిని విస్మరించి, కాంగ్రెస్ నేతల బాగు కోసం పని చేస్తుందని విమర్శించారు. ఢిల్లీ పెద్దల ప్రసన్నం కోసం ఇక్కడి సంపద అంతా దోచి రేవంత్ రెడ్డి కట్టల కట్టల రూపాయలు ఢిల్లీకి పంపటమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు తిప్పన సిద్ధులు, మండల పార్టీ నాయకులు కోటగిరి ప్రమోద్ కుమార్, తుమ్మలపల్లి ధనేశ్వర రావు, ఆకోజు సునీల్ కుమార్, కొల్లం జయకు ప్రేమ్ కుమార్, రేపాక పూర్ణచంద్రరావు, ఏడవ వార్డు సభ్యులు కావూరు గోపి, ఉడత రమేష్,గోసుల శ్రీనివాస్, కావూరి సీతా మహాలక్ష్మి, పూజల లక్ష్మి, మాజీ నియోజకవర్గ ఇన్చార్జి బీరబోయిన వెంకట నర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు,

**భారస లో పలువురు చేరిక**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా నియోజకవర్గ పార్టీ ఇంచార్జి రావులపల్లి రాంప్రసాద్ పార్టీ నాయకులు మానే రామకృష్ణ ఆధ్వర్యంలో 30 కుటుంబాలు బిఆర్ఎస్లో చేరారు. ఎండి ముంతాజ్ రఫీ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు, గోసుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 8 కుటుంబాలు, రేపాక రోహిత్ ఆధ్వర్యంలో పదిమంది యువకులు పార్టీలో చేరారు. వీరందరికీ రావులపల్లి రాంప్రసాద్ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు



# ఉత్తమ కంటెంట్ క్రియేటర్‌గా అవార్డ్ అందుకున్న శ్రావణ్...

**మంగపేట, జూన్ 02డీడీ 9 వార్త**

జిల్లాలోని పర్యాటక రంగ అభివృద్ధికి, ఇక్కడి అందాలను ప్రపంచానికి పరిచయం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తున్న యువ కంటెంట్ క్రియేటర్‌కు ప్రభుత్వ అధికారిక పురస్కారం దక్కింది. ములుగు జిల్లా ఉత్తమ కంటెంట్ క్రియేటర్‌గా గాజుల శ్రవణ్ కుమార్ జూన్ 02 తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించిన అధికారిక వేడుకల్లో ఒక ప్రత్యేకమైన గౌరవం లభించింది. మండలంలోని చెరుపల్లి (కొత్తపేట) గ్రామానికి చెందిన గాజుల శ్రవణ్ కుమార్ గౌడ్ పర్యాటక రంగంలో చేసిన విశేష కృషికి గాను జిల్లా ఉత్తమ కంటెంట్ క్రియేటర్ అవార్డును అందుకున్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు చేతుల మీదుగా శ్రావణ్ కుమార్ ఈ ప్రతిష్టాత్మక అవార్డును, ప్రశంసా పత్రాన్ని



అందుకున్నారు. ముఖ్యంగా అవార్డుకు దారితీసిన శ్రావణ్ కుమార్ క్రియేటివిటీ అంత ములుగు అందాలను ప్రపంచానికి చాటడం ప్రకృతి రమణీయతకు, దట్టమైన అడవులకు, చారిత్రక కట్టడాలకు ములుగు జిల్లా కేరాఫ్ అడ్రస్. లక్నవరం సరస్సు, బొగత జలపాతం, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం, మేడారం సమ్మక్కసారలమ్మ వంటి ఎన్నో అద్భుతమైన ప్రాంతాల విశిష్టతను శ్రావణ్ తన డిజిటల్ కంటెంట్ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఆధునిక సాంకేతికతను, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించుకుంటూ.. ములుగు జిల్లాలోని అన్వేషించని పర్యాటక ప్రాంతాలను సైతం తన వీడియోలు, ఫోటోల ద్వారా ప్రపంచానికి పరిచయం చేశారు. స్థానిక పర్యాటక రంగానికి శ్రావణ్ చేసిన కంటెంట్ క్రియేషన్ వల్ల జిల్లాకు పర్యాటకుల రాక పెరగడమే కాకుండా, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడటంలో పరోక్షంగా దోహదపడింది.

**మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ప్రత్యేక అభినందనలు:**

అవార్డు ప్రధానం చేసిన అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ములుగు జిల్లా లాంటి గిరిజన, అటవీ ప్రాంతాల్లో దాగి ఉన్న పర్యాటక సంపదను వెలికితీసి, డిజిటల్ ప్రపంచంలో జిల్లా కీర్తిని పెంచడంలో శ్రావణ్ కుమార్ లాంటి యువకులు పోషిస్తున్న పాత్ర అభినందనీయమని కొనియాడారు. జిల్లా కలెక్టర్ సైతం శ్రవణ్ సేవలను అభినందిస్తూ, భవిష్యత్తులో జిల్లా పర్యాటక శాఖకు మరింత మద్దతుగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు మంత్రి సీతక్క, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ల చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం నా జీవితంలో మరువలేని అనుభూతి అని అలాగే నా సొంత జిల్లా ములుగులోని అందాలను, సంస్కృతిని ప్రపంచానికి చూపించడమే నా లక్ష్యం. ఈ పురస్కారం నా బాధ్యతను మరింత పెంచింది అని శ్రవణ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, చెరుపల్లి కొత్తపేట గ్రామస్తులు పాల్గొని శ్రావణ్‌కు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఒక గ్రామీణ ప్రాంత యువకుడు తన ప్రతిభతో జిల్లా స్థాయి గుర్తింపు తెచ్చుకోవడం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.



# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళి

**బోనకల్,జూన్ 02,(డీడీ9 వార్త):**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి సంఘం నాయకులు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించాలని నాయకులు పేర్కొన్నారు. అనంతరం మండల కేంద్రంలో ప్రజలకు, ప్రయాణికులకు చల్లని మజ్జిగను పంపిణీ చేశారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానికులు ప్రశంసలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బానోతు కొండ,ఆర్యవైశ్య సంఘం నాయకులు చెడే వెంకటేశ్వరరావు,సీతారాములు,కలవల లక్ష్మీనారాయణ, రంగా జనార్ధన్,బచ్చు వెంకటేశ్వరరావు,సంపత్,తెల్లకుల శ్రీనివాసరావు, పళ్ళబోతుల గోపి,బ్రహ్మం,సాయి కృష్ణ, యువకులు ప్రముఖులు పాల్గొన్నారు.

# రాజుపేట సెంటర్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో ఘనం గా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- **బిఆర్ఎస్ జెండా ఎగురవేసిన బాడిశ నాగరమేష్**

**మంగపేట జూన్ 02 డీడీ 9 వార్త**

మంగపేట మండలం రాజుపేట కేంద్రంగా అత్యంత ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు బి ఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఎడ్లపల్లి నరసింహారావు గారి అధ్యక్షతన, జిల్లా నాయకులు బాడిశనాగ రమేష్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.అంతకుముందు యడ్లపల్లి నర్సింహారావు జాతీయ జెండా ను ఎగుర వేశారు.



అనంతరం జిల్లా నాయకులు బాడిశ నాగ రమేష్ మాట్లాడుతూ 1969 నుండి దశలవారీగా జరిగిన తెలంగా ఉద్యమం లో ఎంతో మంది విద్యార్థులు,యువత ప్రాణాలను కోల్పోయారు. తెలంగాణ రాష్ట్ర కలను నెరవేర్చడానికి తన ప్రాణాలను లెక్క చేయకుండా తెలంగాణ ను సాధించడానికి కెసిఆర్ గారు ఢిల్లీ గద్దెలను వణికించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని,తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక కెసిఆర్ ముఖ్యమంత్రి గా తెలంగాణ ను అన్నీ రంగాలలో దేశం లో నే ముందు వరస లో నిలబెట్టారని,ఎన్నో ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను అందించాడని ఈ సందర్భం గా గుర్తు చేశాడు.

ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు కొమరం ధనలక్ష్మి,కర్రి శ్రీను, కర్రీ శ్యాంబాబు, నిమ్మగడ్డ ప్రవీణ్,హుస్సేన్, ఖాసీం పాషా, మల్లికాంటి శంకర్, చదలవడా సాంబాశివరావు,మధుప్రసాద్ వెంకట్రావు, మాజీ గ్రామ అధ్యక్షులు పండా శ్రీను,బియ్యాని శ్రీను,రుపా భద్రయ్య,మునిగేలా సాంబుల్,రొడ్డ సుదర్శన్, సోయం సీతయ్య పార్టీ మండల నాయకులు సాంబశివరావు ,మంచాల నాగేంద్ర,మహేష్ సుధీర్,బన్ను,సంతోష్ రమేష్ ,మహిళలు యూత్ నాయకులు ,పార్టీ శ్రేణులు, సోషల్ మీడియా వారియర్ మునిగేల నరేష్ తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాంగ్రెస్ దెబ్బతీస్తోంది: ఎమ్మెల్యే పల్లా

- **కేసీఆర్ ఆనవాళ్లను తొలగించే కుట్రలు సాగుతున్నాయి**
- **కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టులే బీఆర్ఎస్ పాలనకు నిదర్శనం**

**జనగామ జూన్ 2(డిడి 9వార్త) బ్యూరో**

కాంగ్రెస్ పాలనలో రైతులు పంట పండించడంలో కాకుండా విక్రయించడంలోనే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం జనగామలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని తెలంగాణ తల్లి విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, 70 ఏళ్లుగా తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో సరిదిద్దిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల లక్ష్యంతో ప్రారంభమైన ఉద్యమాన్ని శాంతియుతంగా విజయవంతం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో రైతులు ధాన్యం విక్రయంలో ఇబ్బందులు పడుతున్నారని, గన్నీ బ్యాగులు, రవాణా సౌకర్యాల కొరతతో కొనుగోళ్లు మందగిస్తున్నాయని ఆరోపించారు. రైతు వ్యతిరేక డిస్కంలు, మోటార్ మీటర్ల విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కాళేశ్వరం, దేవాదుల వంటి ప్రాజెక్టులు, మెడికల్ కాలేజీలు, సచివాలయం, అంబేద్కర్ విగ్రహం వంటి అభివృద్ధి చిహ్నాలు కేసీఆర్ పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. కేసీఆర్ ఆనవాళ్లను తొలగించే ప్రయత్నాలను ప్రజలు సహించరని హెచ్చరించారు.

# అమరుల త్యాగ ఫలమే తెలంగాణ రాష్ట్రం

**మహాదేవపూర్ జూన్ 2 ( డిడి 9 వార్త )**

తొలి, మలి దశ తెలంగాణ పోరుబాటలో అమరుల త్యాగ ఫలమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అని బీఆరెస్ సీనియర్ నాయకుడు దుర్గం పోచయ్య అన్నారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దుర్గం పోచయ్య ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పథకాన్ని, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగాల దశాబ్దాల పోరాటాల ఫలితాంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు బీ ఆర్ఎస్ పార్టీ



నాయకులు కేదార గీత, ఒడేటి సప్న, అరుణ, ఎండి అలీం, కూర తోట రాకేష్, రేవెల్లి రాజశేఖర్,ప్రకాష్,మనోహర్, వెల్లంపల్లి మహేష్ ,శీలం లక్ష్మణ్, రవీందర్, వంశి, ధీ కొండమల్లేష్,మనోజ్ ,కలికోట దేవేందర్ , మధు , కడారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మండల అధ్యక్షుడు: విజయ్ నాయుడు
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి : నల్లపు దుర్గాప్రసాద్
- డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు : చీమలమర్రి మురళీకృష్ణ



చర్ల, జూన్ 2 (డిడి 9 వార్త)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం చర్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళీకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన వీరుల సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా విజయ్ నాయుడు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యార్థులు, యువత, ఉద్యోగులు, ప్రజలు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రజల దీర్ఘకాల పోరాట ఫలితమని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన పార్టీగా చరిత్రలో నిలిచిందన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రం మరింత పురోగతి సాధించేలా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. తదనంతరం డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణతో పాటు ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల సర్పంచ్, ఉపసర్పంచ్ లు,వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రామాలయంలో ప్రత్యేక సుదర్శన హోమం, స్వర్ణ పుష్పార్చన

భద్రాచలం , జూన్ 2 , డిడి9 వార్త

భద్రాచలంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి వారి ఆలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం భద్రాద్రి రామయ్యకు స్వర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా బంగారు పుష్పాలను సమర్పిస్తూ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే యాగశాలలో సుదర్శన హోమం నిర్వహించారు. అదేవిధంగా నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్య కల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణధారణ, జీలకరబెల్లం, మాంగల్యధారణ,తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు. అదేవిధంగా దేవస్థానం ఈవో కార్యాలయంలో ఈవో కె.దామోదర్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలను కొనియాడారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా..

- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..
- తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన పాయం..

మణుగూరు.జూన్ 2 (డి డి 9వార్త)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.

అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఎన్నో త్యాగాలు, పోరాటాలు, ఉద్యమాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. తెలంగాణ సాధన కోసం విద్యార్థులు, యువత, ఉద్యోగులు, ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు చేసిన త్యాగాలను ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక రంగాల్లో అభివృద్ధి సాధించిందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పినపాక నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం మరింత ప్రగతి సాధించి దేశానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ, రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజల ఆశయాల సాధన కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు, యువజన నాయకులు, మహిళా నాయకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు."అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం - వారి ఆశయాల సాధనే మనందరి బాధ్యత" అని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.



# కొమ్ముగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఘనంగా 13వ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ వేడుకలు

అశ్వరావుపేట:జూన్ 02(డిడి 9వార్త)

అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం కొమ్ముగూడెం (గ్రామం) లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా కొమ్ముగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ సర్పంచ్ సోయం సత్యవతి అధ్యక్షతన జరిగిన ఆవిర్భవ వేడుకల్లో పాల్గొన్నా అనంతరం ప్రాధమిక పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు ఆహ్వానం మేరకు పాల్గోని తెలంగాణ తల్లి చిత్రపటానికీ నివాలులు అర్పించిన అనంతరం కొమ్ముగూడెం బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు అధ్వర్యం లో ఏర్పాటు చెసిన 13 వ ఆవిర్భవం వేడుకల్లో పాల్గోని బి.ఆర్.ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ గారి చిత్రపటానికీ నివాలులు అర్పించిన బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం. ఈ సందర్భంగ సోయం వీరభద్రం మట్లడుతు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధన కోసం అనేక మంధీ తొలి,మలి దశ ఉద్యమలలో పాల్గోని అమరులు అయ్యారు అని 1200 మంధీ తెలంగాణ విద్యార్థులు అమరత్వంతో పాటు ఆనాడు టి.ఆర్.ఎస్ పార్టీ వ్యవస్థాపకులు ,ఉద్యమ నాయకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ ఉమ్మడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో తెలంగాణ రాష్ట్రంకి రావల్సినా నీళ్ళనిధులునియమకాలు నినాదం తో ఉద్యమ కాంక్షతో పోరాడి తెలంగాణ రాష్ట్రంనీ సాధించుకున్నం అని 10 సంవత్సరాలు కె.సి. ఆర్ ప్రజారంజకంగా పరిపాలన చెస్తు తెలంగాణ రాష్ట్రంనీ సంక్షేమం ,అభివృద్ధి లో అన్ని రంగాల్లో అగ్రా స్థానం లో ఉంచారు అని గుర్తు చెసారు. నేడు పక్కా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాలకులు తెలంగాణ రాష్ట్రం మీధ విషం చిమ్మె విధముగా మట్లాడటం సరికాదు అని.. హెచ్చరించారు. ఉప సర్పంచ్ బుద్దుల శ్రీను ,వార్డు సభ్యులు కృష్ణ ,మేరీ,కృష్ణవేణి,సోయం నరసింహా రావు,నరసింహా రావుగ్రామస్థులు పాల్గొన్నారు

# గోవుల అక్రమ రవాణా, బలవంతపు వసూళ్ల వ్యవహారంపై డీఎస్పీ, సీఐలకు ఫిర్యాదు

భద్రాచలం, జూన్ 2 , డిడి9 వార్త

భద్రాచలం ప్రాంతంలో గోవుల అక్రమ రవాణా, బలవంతపు వసూళ్లు, ప్రజలను బెదిరిస్తున్న ఘటనలపై సమగ్ర దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సంతోష్ ఆధ్వర్యంలో నేడు భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ గారికి మరియు భద్రాచలం సీఐ నాగరాజు గారికి ఫిర్యాదు పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా కుంజా సంతోష్ మాట్లాడుతూ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి పవిత్ర క్షేత్రమని, ఈ ప్రాంతంలో గోవుల అక్రమ రవాణా, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న అంశాలపై ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. ఈ వ్యవహారాల వెనుక ఉన్న వ్యక్తులు, ముఠాలు, ఆర్థిక లావాదేవీలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని పోలీసు అధికారులను కోరినట్లు




తెలిపారు. ప్రజల భద్రత, శాంతి భద్రతలు మరియు భద్రాచలం క్షేత్ర గౌరవాన్ని పరిరక్షించే దిశగా పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుంజా ధర్మా, నిడదవోలు నాగబాబు, ముత్యాల శ్రీనివాస్, బోడ సత్యనారాయణ, సవలం వంశీ, ధర్మ జాగరణ గోరక్షక సభ్యులు సుబ్రమణ్యం,సిద్ధార్థ, పృథ్వీ, పూర్ణ దరి తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ

- ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలి.. సామాజిక, ఆర్థిక తెలంగాణ కోసం పోరాటం కొనసాగాలి: సీపీఐ నేతలు



**పెద్దపల్లి బ్యూరో, జూన్ 02 (డిడి9 వార్త):** సకల జనుల సమ్మె, విద్యార్థుల పోరాటాలు, అమరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, అయితే రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను పూర్తిస్థాయిలో నెరవేర్చడంలో పాలకులు విఫలమయ్యారని సీపీఐ నాయకులు విమర్శించారు. సామాజిక, ఆర్థిక తెలంగాణ సాధన కోసం మరో దశ పోరాటం అవసరమని పిలుపునిచ్చారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం గోదావరిఖనిలోని భాస్కర్‌రావు భవన్‌లో సీపీఐ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు గోసిక మోహన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

**ఉద్యమ చరిత్రను గుర్తుచేసిన నేతలు**

అనంతరం జరిగిన సభలో సీపీఐ రాష్ట్ర నాయకులు గోసిక మోహన్, గౌతం గోవర్ధన్, ఏఐటీయూసీ కేంద్ర ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కె.స్వామి మాట్లాడారు. తెలంగాణ కోసం 1969 ఉద్యమం నుంచి మలిదశ పోరాటం వరకు వేలాది మంది విద్యార్థులు, యువకులు, ప్రజలు చేసిన త్యాగాలను వారు గుర్తుచేశారు.

మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మె, ఉద్యోగుల ఉద్యమాలు తెలంగాణ సాధనలో కీలక మలుపులుగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం సీపీఐ జాతీయ స్థాయిలో తీర్మానం చేయించడమే కాకుండా ప్రత్యక్ష ఉద్యమాల్లోనూ చురుకుగా పాల్గొందని వివరించారు.

**ఆకాంక్షలకు దూరంగా పాలన**

తెలంగాణ ఏర్పడి 12 సంవత్సరాలు గడిచినా నిరుద్యోగ యువత, కార్మికులు, పేద ప్రజల ఆశలు పూర్తిగా నెరవేరలేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాగిన ఉద్యమ ఫలాలు ప్రజలకు అందకుండా పోయాయని విమర్శించారు.

గత పాలకులు అధికార దుర్వినియోగానికి పాల్పడి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని ఆరోపించారు. అమరుల కుటుంబాలకు ఇప్పటికీ పూర్తి న్యాయం జరగలేదని, ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వాలు దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.

**మరో దశ పోరాటానికి సిద్ధం కావాలి**

ప్రజల హక్కులు, ఉద్యోగాలు, సంక్షేమం కోసం సామాజిక, ఆర్థిక తెలంగాణ సాధన దిశగా ప్రజలు, కార్మికులు మరోసారి ఐక్యంగా ఉద్యమించాలని నాయకులు పిలుపునిచ్చారు.

సీపీఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మార్కాపురి సూర్య, తాళ్లపెల్లి మల్లయ్య, తొడుపునూరి రమేశ్ కుమార్, రేణుకుంట్ల ప్రీతం, అసాల రమ, దుబాసి రేణుక, సిరిసిల్ల మల్లేష్, గంగారపు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ1లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

- జెండా ఆవిష్కరించిన జీఎం లలిత్ కుమార్ – తెలంగాణ రన్, సాంస్కృతిక ప్రదర్శనలతో సందడి




**పెద్దపల్లి బ్యూరో, జూన్ 02 (డిడి9 వార్త):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగరేణి రామగుండం ఏరియా 1 ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్జీ1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ జీఎం కార్యాలయంలో తెలంగాణ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా తెలంగాణ తల్లి చిత్రపటం, ప్రొఫెసర్ జయశంకర్ సార్, అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.

జీఎం లలిత్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి పచ్చజెండా ఊపడంతో "తెలంగాణ రన్" ప్రారంభమైంది. జీఎం కార్యాలయం నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు సాగిన ర్యాలీలో అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు, కుటుంబ సభ్యులు, పట్టణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

తెలంగాణ రన్‌లో భవాని పోతరాజులు, మహిళల డప్పు బృందాలు, బోనాలు, బతుకమ్మలు, కోలాటం, జానపద నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాంప్రదాయ కళారూపాలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించగా, సమ్మర్ కోచింగ్ విద్యార్థుల ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భంగా జీఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఉద్యోగి తన వంతు బాధ్యతగా కృషి చేయాలని, నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను సాధించి బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

గోదావరి కళా ప్రాంగణం, జీఎం కాలనీలో సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, తెలంగాణ వంటకాల స్టాల్స్, వివిధ ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్జీ రీజియన్ క్వాలిటీ జీఎం సుజోయ్ మజుందర్, ఎస్ఓటు జీఎం చంద్రశేఖర్, సీఎంఓఏ కార్యదర్శి కోల మల్లేష్, ఏజీఎంలు రామ్మోహన్ రావు, అంజనేయులు, ప్రాజెక్టు అధికారి రమేష్, అధికారులు, యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పారిశ్రామిక ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# బీజేపీలో 48వ డివిజన్ మహిళల భారీ చేరిక

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి

**పెద్దపల్లి బ్యూరో, జూన్ 02 (డిడి9 వార్త):** రామగుండం నియోజకవర్గంలోని 48వ డివిజన్‌లో పలువురు మహిళలు భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరారు. లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ అధ్యక్షతన, ఎల్తూరి సరిత-రాజయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి పార్టీ కండువాలు కప్పి మహిళలను పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ, దేశాభివృద్ధి, మహిళా సంక్షేమం, సామాజిక న్యాయం కోసం బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందన్నారు. మహిళలు స్వచ్ఛందంగా పార్టీలో చేరడం బీజేపీ బలోపేతానికి నిదర్శనమని పేర్కొన్నారు.

ఎల్తూరి సరిత-రాజయ్య మాట్లాడుతూ..., బీజేపీ సిద్ధాంతాలు, ప్రజా సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై ఈదునూరి సంధ్య, అనసూర్య, స్వప్న, సుమలత, సహన, స్రవంతి, రాధిక, రాజమౌళి, అను, లావణ్య, భాగ్య, తార, మహేశ్వరి, రాధ, రాజేశ్వరి, చంద్రకళ తదితరులు పార్టీలో చేరినట్లు తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముస్కుల భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు తడగొండ నరసన్న, మాజీ మండల అధ్యక్షులు కోడూరు రమేష్, లక్ష్మీనగర్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బియ్యాల మహేందర్, ఇదినూరి విక్రమ్, చెర్రీ, వేణు, రాజమౌళి, లక్ష్మణ్ తదితర నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# రత్నాపూర్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- జెండా ఆవిష్కరించిన సర్పంచ్ పల్లె ప్రతిమ

**పెద్దపల్లి బ్యూరో, జూన్ 02 (డిడి9 వార్త):** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ పల్లె ప్రతిమా పీవీ రావు తెలంగాణ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలను కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.





ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగుల సంతోష్, వార్డు సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్, కలవేన రవి, ఖండే లక్ష్మీ గట్టయ్య, ఖండే సాహితీ పోచం, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నం మణితేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ సేవలకు అరుదైన గౌరవం

జనగామ జూన్ 2(డిడి 9వార్త ) బ్యూరో



హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు డా. చింత ఎల్లస్వామికు అరుదైన గౌరవం దక్కింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యార్థి ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన ఎల్లస్వామిని ప్రముఖులు ఘనంగా సన్మానించారు.

అలైయే బలయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఈటల రాజేందర్, కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బండారు దత్తాత్రేయ, విద్యాసాగర్ రావు తదితర ప్రముఖులు పాల్గొని తెలంగాణ ఉద్యమంలో విశిష్ట సేవలు అందించిన ఉద్యమకారులను సత్కరించారు.

2009 నుంచి 2014 వరకు కొనసాగిన మలిదశ తెలంగాణ ఉద్యమంలో డా. చింత ఎల్లస్వామి కీలక పాత్ర పోషించారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ ఉస్మానియా విశ్వవిద్యాలయం కేంద్రంగా ఉద్యమాన్ని ముందుకు నడిపించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యార్థులను సమీకరించడం, ఉద్యమ కార్యక్రమాలను నిర్వహించడం, రాష్ట్రవ్యాప్తంగా చైతన్య యాత్రలు చేపట్టడం ద్వారా ప్రత్యేక గుర్తింపు పొందారు. ఉద్యమ సమయంలో నమోదైన కేసుల కారణంగా రెండుసార్లు జైలు జీవితాన్ని అనుభవించినప్పటికీ వెనకడుగు వేయకుండా తెలంగాణ సాధన కోసం పోరాటాన్ని కొనసాగించారు. ప్రజల్లో తెలంగాణ ఆకాంక్షలను బలపరిచేందుకు, ఉద్యమ స్ఫూర్తిని గ్రామీణ ప్రాంతాలకు తీసుకెళ్లేందుకు విశేష కృషి చేశారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలనే లక్ష్యంతో భూపాలపల్లి నుంచి ఉస్మానియా విశ్వవిద్యాలయం వరకు సుమారు 280 కిలోమీటర్ల విద్యార్థి పాదయాత్రకు నాయకత్వం వహించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పర్యటిస్తూ విద్యార్థులు, యువతలో తెలంగాణ భావజాలాన్ని బలంగా నాటేందుకు కృషి చేశారు. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని సొంత గ్రామం ఇబ్రహీంపూర్‌కు చెందిన డా. చింత ఎల్లస్వామికి ఈ గౌరవం దక్కడం పట్ల గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో గ్రామం పేరు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందేలా చేసిన ఎల్లస్వామి సేవలు యువతకు ఆదర్శమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఇబ్రహీంపూర్ గ్రామ పెద్దలు, యువకులు, ప్రజాప్రతినిధులు డా. చింత ఎల్లస్వామికి అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సొంత గ్రామానికి చెందిన వ్యక్తికి రాష్ట్రస్థాయి సన్మానం లభించడం గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా డా. చింత ఎల్లస్వామి మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ సాధన కోసం పోరాడిన వేలాది మంది ఉద్యమకారుల త్యాగాలు, కృషి ఫలితంగానే రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

---

# తెలంగాణ చరిత్ర పై చెరగని సంతకం కేసీఆర్..

- **ప్రొఫెసర్ జయశంకర్ సార్ (TBGKS) కార్యాలయంలో జండా ఆవిష్కరణ..**
- **అనంతరం కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్న టి బి జి కె యస్ నాయకులు, శ్రేణులు..**



మణుగూరు.జూన్ 2 (డి డి 9వార్త)

తెలంగాణ రాష్ట్ర సాధన అనేది భారత దేశ చరిత్రలోనే అపూర్వ గట్టం. త్యాగాల పునాదులపై ఉద్యమాన్ని నడిపించి గెలిపించడంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాత్ర అత్యున్నతమైనదని, అర్ధ శతాబ్దపు తెలంగాణ ఆరాటాన్ని పోరాటాన్ని ఆశించిన గమ్యానికి చేర్చిన ఘన చరిత్ర కేసీఆర్ కు దక్కుతుందని టి బి జి కె యస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ వూకంటి ప్రభాకర రావు, ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర 12 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని పీవీ కాలనీ జయ శంకర్ సార్ టి బి జి కె యస్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించినారు. జాతీయ జెండా, గులాబీ జెండా ఆవిష్కరణ అనంతరం కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మిఠాయి ద్వారా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారిరువురు మాట్లాడుతూ.. ఉక్కు సంకల్పతో ఉద్యమానికి ఊపిరి పోసి తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను తిరిగి ప్రజ్వలింపజేసిన మహానాయకుడు కేసీఆర్ అని వారు తెలిపారు. కేసీఆర్ చారిత్రాత్మక దీక్షతో తెలంగాణ ప్రకటన సాధ్యమైందని తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో 2009 నవంబర్ 27 నుంచి డిసెంబర్ 9 వరకు 11 రోజులపాటు కెసిఆర్ కొనసాగించిన ఆమరణ నిరాహార దీక్ష భూమి ఆకాశాలను ఒక్కటిగా చేయడం కేసీఆర్ దీక్షకు మద్దతుగా సింగరేణి కార్మికులు సకల జనుల సమ్మెను విజయవంతం చేసి తెలంగాణ స్వప్న సాకారం చేయడం జరిగిందని వారు తెలిపారు. తెలంగాణ అవతరణ తర్వాత కేసీఆర్ తొలి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి పదేళ్ల పాలనలో ప్రజా, కార్మిక శ్రేయస్సే పరమావధిగా పని చేశారని సింగరేణి 100 ఏళ్లకు పైగా ఉన్న చరిత్రలో పరిష్కారం కాని అనేక సమస్యలను సైతం కేసీఆర్ పాలనలో పరిష్కరించి సంస్థ ప్రగతిలో, కార్మిక సంక్షేమంలో అద్భుతాలను ఆవిష్కరించి స్వర్ణ యుగాన్ని చూపించారని వారు తెలిపారు. తెలంగాణ మోడల్ కేసీఆర్ పాలన సర్వత్రా ప్రశంశలు అందుకుందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. వంద రోజుల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని మాటల గారిడితో అరచేతిలో వైకుంఠం చూపించిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల కు పైగా పాలనలో ఏ ఒక్క హామీని పూర్తి స్థాయిలో అమలు పరచకుండా ప్రజలను, కార్మికులను మోసం చేసిందని వారు ఆరోపించారు. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో కార్మిక ఓట్లతో గెలిచిన సంఘాలు ఎన్నికల హామీలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, కొత్త సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టలేదని కేసీఆర్ పాలన, టిబిజికెయస్ గుర్తింపు కార్మిక సంఘం గా ఉన్న సమయంలో పథకాలను, సంక్షేమాన్ని సైతం కొనసాగించడానికి అనేక ఆపసోపాలు పడుతున్నాయని వారు తెలిపారు. ప్రజా, కార్మిక పక్షాన ప్రశ్నిస్తున్నందుకు ప్రతీకార దాడులకు పాల్పడుతున్నప్పటికీ గులాబీ సైనికులు అద్భుతమైన సహనం,పరిణితి చూపిస్తున్నారని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రజలు,కార్మికులు నేటి కాంగ్రెస్ పాలనతో, గెలిచిన కార్మిక సంఘాల నాయకులతో విసుగెత్తి మన గులాబీ జెండా కేసీఆర్ పాలన మరల రావాలని చూస్తున్నారని బిఆర్ఎస్, టిబిజికెయస్ నాయకులు మరింత నిబద్ధతను ప్రజా, కార్మిక హృదయాలను గెలుచుకోవడానికి రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తూ కేసీఆర్ పాలన మరల తిరిగి తీసుకు రావడానికి చెక్కు చెదరని విశ్వాసంతో పని చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో నాయకులు మునిగేల నాగేశ్వర రావు, సుద్దాల సంపత్ కుమార్, జంగం రాజ్ కుమార్, సాంబార్ రాజశేఖర్, పికె నాగరాజు, ఇజ్రాయిల్,ఇందూరి శంకర్,మస్తాన్ మహమ్మద్ జానీ, మాదసి శ్రీనివాస్, చింతల శ్రీనివాస్, సింగర్ పవన్, గఫూర్,అమీనుద్దీన్, కృష్ణ,మూస, జూనియర్ కేసీఆర్, హబీబ్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

---

## 13వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

భద్రాచలం , జూన్ 2 , డిడి9 వార్త,

13వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఐటిడిఏ ప్రాంగణంలోని రవాణా శాఖ భద్రాచలం యూనిట్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ ఉద్యమ చరిత్ర, రాష్ట్ర ఆవిర్భావ ప్రాముఖ్యతను వివరించారు.ఆయన మాట్లాడుతూ, ఆరు దశాబ్దాల పాటు సాగిన తెలంగాణ ఆత్మ గౌరవ పోరాటంలో ఎందరో ఉద్యమకారులు తమ ప్రాణాలను అర్పించారని, వారి త్యాగాల ఫలితంగానే 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ముఖ్యంగా మలి దశ తెలంగాణ ఉద్యమంలో.. తన పాత్ర ను గుర్తు చేసుకుంటూ.. కొత్తగూడెం తాలూకా టి ఎన్ జీ ఓల అధ్యక్షులు గా, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ గా మరియు తెలంగాణ పొలిటికల్ జే ఏ సి కొత్తగూడెం రెవిన్యూ డివిజన్ కన్వీనర్ గా.. ఉద్యమం లో చురుకుగా పాల్గొన్నట్లు తెలియజేసారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో శ్రీకాంతాచారి, యాదయ్య, పోలీస్ కిష్టయ్య, యాదయ్య, వేణుగోపాల చారి , యాది రెడ్డి,కవితతో పాటు సుమారు 1200 మంది అమరుల త్యాగాలను స్మరించుకున్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అన్ని రంగాల్లో విశేష అభివృద్ధి సాధించిందని, రవాణా శాఖలో కూడా పలు సంస్కరణలు అమలవుతున్నాయని తెలిపారు.

రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల విలువైన ప్రాణాలను కాపాడే లక్ష్యంతో "ARRIVE ALIVE" కార్యక్రమం ద్వారా విస్తృత స్థాయిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు.

అమరులందరికీ ఘన నివాళులు అర్పిస్తూ, వారు కన్న తెలంగాణ స్వప్నాలు సంపూర్ణంగా సాకారం కావాలని, దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ (AMVI) రాజశేఖర్ రెడ్డి, టీజీవో ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. కామేశ్వరరావు, కానిస్టేబుల్ శివయ్య, నాగేశ్వరరావు, భీముడు, మొబైల్ కోర్టు సిబ్బంది, ఐసీడీఎస్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

## మణుగూరు పట్టణంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

మణుగూరు.జూన్ 2 (డి డి 9వార్త)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు జాతీయ జెండాను మరియు బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు నడిపించి,గెలిపించిన గొప్ప నాయకుడు,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు అని ఆయన అన్నారు. తెలంగాణ పోరాటాన్ని ఆశించిన గమ్యానికి చేర్చిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందని రేగా పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర 12 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు . తెలంగాణ వచ్చాడో, కెసిఆర్ చచ్చుడో అనే నినాదంతో సుమారు పదకొండు రోజుల పాటు కొనసాగించిన ఆమరణ నిరాహార దీక్ష, దానికి తోడు సకల జనుల సమ్మె తో ఉద్యమం ఉధృతంగా మారి ప్రత్యేక రాష్ట్రం కల సాకారమైంది అని రేగా కాంతారావు తెలిపారు. తొలి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత పదేళ్ల పాలనలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం,అన్నదాతల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని ఆయన తెలిపారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఎంతో ఎత్తుకు ఎదిగిన తెలంగాణ రాష్ట్రాన్ని రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో తిరోగమనం దిశగా పయనిస్తోందని రేగా ఆరోపించారు.

# వెంకమ్మ చెరువు వరద కాలువను పరిశీలించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ..

**అశ్వారావుపేట:జూన్ 02(డిడి 9 వార్త)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలంలోని రామన్నగూడెం గ్రామ పరిధిలో ఉన్న వెంకమ్మ చెరువు వరద కాలువను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ మంగళవారం ప్రత్యక్షంగా పరిశీలించారు.

రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని చెరువు భద్రత, వరద నీటి ప్రవాహం, కాలువ సామర్థ్యం, రైతులకు కలిగే ప్రయోజనాలపై అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సమీక్ష నిర్వహించారు.

వెంకమ్మ చెరువు ఈ ప్రాంత వ్యవసాయానికి కీలకమైన నీటి వనరుగా నిలుస్తుండటంతో పాటు రామన్నగూడెం, పరిసర గ్రామాల రైతులకు సాగునీటి అవసరాలను తీర్చడంలో ముఖ్య పాత్ర పోషిస్తోంది. ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో చెరువులో నీటి నిల్వలు పెరిగిన పరిస్థితిలో వరద కాలువ సక్రమంగా పనిచేస్తుందా లేదా అన్న విషయాన్ని మంత్రి, ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు.

పరిశీలన సందర్భంగా కాలువ వెడల్పు, లోతు, నీటి ప్రవాహ మార్గం, ఎక్కడైనా ఆక్రమణలు లేదా అవరోధాలు ఉన్నాయా అనే అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాలువలో పేరుకుపోయిన పూడికను తొలగించడం, నీటి ప్రవాహానికి ఆటంకం కలిగించే చెట్లు, పొదలను తొలగించడం, అవసరమైన చోట మరమ్మతులు చేపట్టడం వంటి చర్యలను వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్య అంశంగా పరిగణిస్తోందన్నారు. సాగునీటి వనరుల అభివృద్ధి, చెరువుల పునరుద్ధరణ, కాలువల ఆధునీకరణ ద్వారా గ్రామీణ వ్యవసాయాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. భారీ వర్షాలు కురిసే సమయంలో గ్రామాలు, పంట పొలాలకు ఎలాంటి నష్టం జరగకుండా వరద కాలువలు సమర్థవంతంగా ఉండాలని, అందుకోసం అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

చెరువులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటివని, వాటి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి పేర్కొన్నారు. చెరువుల ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని, రైతులకు సాగునీరు అందుతుందని, పశువులకు తాగునీటి సమస్య కూడా తీరుతుందని వివరించారు. అందువల్ల చెరువుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందని తెలిపారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గంలో రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలోని చెరువులు, కాలువలు, సాగునీటి వనరుల అభివృద్ధి కోసం ప్రభుత్వం సహకారంతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. వెంకమ్మ చెరువు వరద కాలువ బలోపేతం కావడం ద్వారా రామన్నగూడెం సహా పరిసర గ్రామాల రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.రైతులు ఎదుర్కొంటున్న నీటి సమస్యలు, పంటల సాగుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, కాలువల నిర్వహణ తదితర అంశాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. గ్రామాల అభివృద్ధి, రైతుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.పరిశీలన సందర్భంగా స్థానిక రైతులు, గ్రామస్తులు తమ సమస్యలను మంత్రి, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వర్షాకాలంలో కాలువల ద్వారా నీటి పారుదల సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కొన్ని ప్రాంతాల్లో పూడిక తొలగింపు, కాలువ విస్తరణ అవసరమని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రైతు నాయకులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



# అశ్వారావుపేటలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**అశ్వారావుపేట:జూన్ 02(డిడి 9 వార్త)**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేట రింగ్ రోడ్డు సెంటర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకలో *అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు * పాల్గొని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ ఉద్యమ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు.ఆ తర్వాత జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాను ఆవిష్కరించారు.వేడుకల్లో పాల్గొన్న పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో ఉత్సాహంగా మెచ్చా నాగేశ్వరరావు నృత్యాలు చేస్తూ సందడి చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాన్ని గుర్తు చేసుకున్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసిందని. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై విమర్శలు గుప్పించారు.ఎన్నటికైనా తెలంగాణకు గులాబీ జెండా మాత్రమే శ్రీరామ రక్ష అని మళ్ళీ కెసిఆర్ గారిని ముఖ్యమంత్రిని చేసేదాక ప్రతి ఒకరు మరింత కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.అలాగే రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు సీ తా రా మ స్వా మి , జూ ప ల్లి రమణరావు, వగెల పూజ ,మోహన్ రెడ్డి ,us ప్రకాశ్ రావు,కాసాని నాగ శేష పద్మ(చంద్ర మోహన్),సంక ప్రసాద్, కౌన్సిలర్లు రవి కిరణ్,డా భూక్యా జ్యోతి(ప్రసాద్),మాజీ ZPTC సున్నం నాగమణి, జుజ్జూరపు శ్రీరామ్ మూర్తి , గూడవర్తి వెంకటేశ్వరరావు, సత్యవరపు సంపూర్ణ ,మాజీ సర్పంచ్ సాధు జ్యోత్స్న ,యేలేటి పార్వతి ,రఘురాం ,ఆరేపల్లి సౌజన్య( గోవింద్),నాని,తగరం జగన్నాథం, జిల్లా శ్రీదేవి,సంకుల స్వరూపా,శ్రీను,బజారయ్య ,మండవ సత్య ,మోటూరి మోహన్, బుజ్జి బాబు ,దిలీప్ ,జక్కుల రాంబాబు ,అప్పారావు ,ఉస్మాన్,రఫీ,తుంపాటి రమేష్, చిన్నబ్బాయి,ఆరేపల్లి రాంబాబు ,ఏసు,అమీర్,గంగాధర్,వెంకన్నదొర్ర, బన్ను ,ప్రదీప్,భారత, భార్గవ్, రహీమ్ తదితరులు పార్టీనాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

# రోడ్లు వేశారు తూములు మరిచారు

- **సిసి రోడ్ వేసి సైడ్ మట్టి పోయాక గ్రామ ప్రజలు ఇక్కట్లు**

**కన్నాయిగూడెం జూన్ 2(డిడి 9వార్త)**

కన్నాయిగూడెం మండల కేంద్రంలో గల గూరేవుల గ్రామంలో 7,8 వ వార్డు ఓ కాంట్రాక్టర్ సీసీ రోడ్డు వేశారు తూమురు వేయకపోవడంతో ఆ రోడ్డు ప్రశ్నార్థకంగా మారింది. ఒక రోడ్డు నుంచి మరో రోడ్డుకు మధ్యలో సైడు కాలువ ఉంది రోడ్లు కలుపుతూ మోరీ వేయాల్సి ఉంది.మోరీ లేకుండా



రోడ్డు వేసిన కాలని వాసులకు ఎలాంటి ప్రయోజనం లేదని కాలని వాసులు అంటున్నారు

రోడ్లు వేసి నెలలు గడుస్తున్నా ఇప్పటికి తూములు మాత్రం వేయలేదు అక్కడ మోరీ వేస్తేనే కాలని వాసులకు ఉపయోగం. మరో రోడ్డు రెండు పక్కల మోరీ వేయకుండా వదిలేసి ఉండడంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.సంవత్సరాలు గడుస్తున్నా సమస్యలు పట్టించుకునే వారే లేరు గ్రామ పంచాయతీ లోని సమస్యలు చూడడానికి క్షణం తీరిక లేదా పంచాయతీ కార్యదర్శి కి మరియు సర్పంచ్ కు అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిసి రోడ్లు వేసి సైడ్ మట్టికి పోయక పోవడంతో ముసలి వాళ్ళు చిన్న పిల్లలు ఆ రోడ్డు ఎక్కే

పరిస్థితి లేక ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుంది. వర్షాకాలం మొదలైతే రైతు లకు ఆ రోడ్డు మీద ఎడ్ల బండ్లు ట్రాక్టర్లు నడవలేని పరిస్థితి నెలకొంటుంది. కాలని వాసులకు ఇబ్బంది కరమైన రోడ్డును తక్షణమే పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ తూములు ఏపించి కాలనీ వాసులకు బాసటగా నిలవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు





# ఘనంగాతెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మహాదేవపూర్ జూన్ 2 ( డిడి 9 వార్త )**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహాదేవపూర్ బిజెపి మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అమరుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షలు, ఉద్యమ స్ఫూర్తితో ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు. మన భాష, మన యాస, మన సంస్కృతి, మన సంప్రదాయాలు ప్రపంచవ్యాప్తంగా మరింత గర్వంగా నిలవాలని అన్నారు కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి బల్ల శ్రవణ్, ఉపాధ్యక్షుడు అంకరి రాజేందర్,ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రాకేష్, చంటి,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు



## ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన యూనిట్ హెడ్ ఎస్.కే. జిందాల్

పెద్దపల్లి బ్యూరో, జూన్ 02 (డిడి9 వార్త):

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ లో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంస్థ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో యూనిట్ హెడ్ శ్రీ ఎస్.కే. జిందాల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో సాధిస్తున్న అభివృద్ధిని కొనియాడుతూ, రాష్ట్ర ప్రగతిలో పరిశ్రమల పాత్ర కీలకమని పేర్కొన్నారు. యూనిట్ హెడ్ ఎస్.కే. జిందాల్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పారిశ్రామిక, వ్యవసాయ, మౌలిక వసతుల రంగాల్లో విశేష అభివృద్ధి సాధించిందన్నారు. దేశ ఆహార భద్రతకు అవసరమైన ఎరువుల ఉత్పత్తిలో ఆర్‌ఎఫ్‌సీఎల్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈ వేడుకల్లో అధికారులు, ఉద్యోగులు, కార్మికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంస్థకు చెందిన సీనియర్ అధికారులు, ఉద్యోగులు, వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

పెద్దపల్లి బ్యూరో, జూన్ 02 (డిడి9 వార్త):

రామగుండం నియోజకవర్గ పరిధిలోని పాలకుర్తి, అంతర్గాం మండలాల అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మంగళవారం ఎన్టీపీసీ మిలీనియం హాల్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అధికారులతో, పార్టీ నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా కృషి చేయాలని తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండాలని, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించి సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని పేర్కొన్నారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ మండలాల సమస్యలు, అభివృద్ధి అవసరాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో ఆదర్శ గ్రామంగా కన్నాయిపల్లి: ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ, జూన్ 2(డిడి 9 వార్త) బ్యూరో

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రఘునాథపల్లి మండలం కన్నాయిపల్లి గ్రామంలో నిర్వహించిన సామూహిక ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని నూతనంగా నిర్మించిన 7 ఇందిరమ్మ ఇళ్లను, సీసీ రోడ్డును, ఆర్.ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, కన్నాయిపల్లిని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, ఇప్పటికే



40 ఇళ్లకు రూ.2 కోట్ల నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. జులై చివరి నాటికి ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించడంతో పాటు, రెండో విడతలో మరో 10 ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

గ్రామంలో సీసీ రోడ్లు, తాగునీటి సదుపాయాల కోసం నిధులు కేటాయించినట్లు పేర్కొన్న ఆయన, త్వరలో గ్రామ పంచాయతీ భవనానికి రూ.20 లక్షలు, ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు రూ.10 లక్షలు మంజూరు చేస్తామని తెలిపారు. మహిళా భవనం పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను కూడా అందజేస్తామని చెప్పారు.

తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన రెండేళ్లలో నియోజకవర్గంలో సాగునీటి సమస్యను గణనీయంగా పరిష్కరించినట్లు పేర్కొన్నారు. దేవాదుల కాలువ ద్వారా గోదావరి జలాలను కన్నాయిపల్లి చెరువుకు తీసుకొచ్చి రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించామని వివరించారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి తావు లేదని, అర్హులైన ప్రతి లబ్ధిదారుడి ఇంటికి ప్రభుత్వ ఫలాలు చేరేలా కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి నిజాయితీతో పనిచేసే నాయకత్వానికే ప్రజలు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జనగామ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు జగదీష్ చందర్ రెడ్డి, లింగజీ, రఘునాథపల్లి మండల అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ నాయకులు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైజింగ్ తెలంగాణ లక్ష్యాలతో రామగుండం అభివృద్ధి

- ఎమ్మెల్యే సహకారంతో నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాం: మేయర్ మహంకాళి స్వామి

పెద్దపల్లి బ్యూరో, జూన్ 02 (డిడి9 వార్త):

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మహంకాళి స్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం అనేక దశాబ్దాల పోరాటాలు, వేలాది మంది ఉద్యమకారుల త్యాగాలు, అమరవీరుల ఆత్మబలిదానాల ఫలితంగా ఆవిర్భవించిందన్నారు. యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ చొరవతో తెలంగాణ రాష్ట్ర కల సాకారమైందని పేర్కొన్నారు.

గత రెండేళ్లలో తెలంగాణ రాష్ట్రం పారిశ్రామిక, వ్యవసాయ, విద్య, వైద్య, మౌలిక సదుపాయాలు, సంక్షేమ రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల విస్తరణ, మహిళా సాధికారత, రైతు సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, మంత్రి డి. శ్రీధర్ బాబు సహకారంతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నగరం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని మేయర్ అన్నారు. రామగుండాన్ని పరిశుభ్రమైన, చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నగర అభివృద్ధిలో కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని కొనియాడారు. ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ జె. అరుణ శ్రీ, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నగర పాలక సంస్థ మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.





## ఎన్టీపీసీలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి బ్యూరో, జూన్ 02 (డిడి9 వార్త):

ఎన్టీపీసీ రామగుండం & తెలంగాణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం పీటీఎస్‌లోని జ్యోతి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, వివిధ సంఘాల ప్రతినిధులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ జనరల్ మేనేజర్ (ఓ అండ్ ఎం) ముకుల్ రాయ్ సీఐఎస్ఎఫ్ సిబ్బంది గౌరవ వందనం మధ్య జాతీయ పతాక స్థలం వద్దకు చేరుకుని తెలంగాణ రాష్ట్ర పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతాలాపనతో వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉద్యోగులు, అతిథులకు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ కార్మిక్ సంఘ్, ఎన్టీపీసీ మజ్దూర్ యూనియన్, ఎన్టీపీసీ ఎస్సీ/ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్, ఎన్ఈఏఆర్ మరియు సెంట్రల్ ఎన్బీసీ సభ్యుల ప్రతినిధులు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర సాధన నుంచి అభివృద్ధి వరకు సాగిన ప్రగతిపథాన్ని వివరించారు. ముఖ్య అతిథి ముకుల్ రాయ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సంస్థ అభివృద్ధికి ఎన్టీపీసీ ఉద్యోగులు అందిస్తున్న సేవలను కొనియాడుతూ, సుస్థిర అభివృద్ధి, కార్యనిర్వహణలో ప్రతిభ, దేశ నిర్మాణంలో ఎన్టీపీసీ పాత్రను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.